విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

## సీబీఎస్ఈ ఫలితాల్లో 'సెయింట్ పీటర్స్' విజయభేరి

హనుమకొండ, మే 14: సీబీఎస్ఈ ఫలితాల్లో నగరంలోని సెయింట్ పీటర్స్ సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించినట్లు విద్యాసంస్థల ప్రిన్సిపాల్ గోపు మధ్యాస్‌రెడ్డి, డైరెక్టర్ గోపు సునితారెడ్డి తెలిపారు. 12, 10వ తరగతుల పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. 12వ తరగతి ఎంపీసీలో నిషాంత్ 96శాతం, సాకేత్‌రావు 83శాతం, సాయితులసీరాం 76శాతం, సాయివర్ధన్ 73శాతం, పూజిత 72శాతం, బైపీసీలో ఆఫియా, సంహిత 83శాతం, సుహా, బుష్రా 75శాతం మార్కులు సాధించినట్లు వివరించారు. అలాగే 10వ తరగతిలో కే సరయూ 96.5శాతం, లీనస్ 96శాతం, అబ్దుల్లా జైద్ 96శాతం మార్కులు సాధించగా, 21మంది విద్యార్థులు 90శాతం, 53మంది విద్యార్థులు 85శాతానికి పైగా, 77 మంది విద్యార్థులు 75శాతానికి పైగా, మిగతా విద్యార్థులు 65శాతానికి పైగా మార్కులు సాధించారని వివరించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల ప్రిన్సిపాల్, డైరెక్టర్, అధ్యాపక బృందం అభినందించారు.

## కేంద్ర బలగాలకు సీపీ అభినందనలు

సుబేదారి, మే 14: పార్లమెంట్ ఎన్నికల బందోబస్తు విధులు నిర్వర్తించిన కేంద్ర పోలీస్ బలగాలను సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. మంగళవారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో కేంద్ర పోలీస్ బలగాల అధికారులు సనతోదేవి, సోమ్‌జిత్ భగత్, శరత్‌నాథ్, సంజయ్‌కుమార్, అనీష్, రాంనారాయణ, బిస్వాస్, రాంకుమార, బాధు, రాంచంద్రసింగ్‌ను సీపీ శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.

## కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఖిలావరంగల్, మే 14: పదో తరగతిలో 7.0 కంటే ఎక్కువగా జీపీఏ సాధించిన విద్యార్థులు కార్పొరేటర్ కళాశాలలో విద్యనభ్యసించేందుకు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ, మైనార్టీ విద్యార్థులు మాత్రమే తెలంగాణ ఈ పాస్ వెబ్‌సైట్‌లో ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే నెల 3న విద్యార్థుల ఎంపిక, 6న సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు.

## కోటలో బుర్ర రాములు యాది సభ

ఖిలావరంగల్, మే 14: ఖిలావరంగల్ పడమర కోటలో మానవ హక్కుల వేదిక రథసారథి డాక్టర్ బుర్ర రాములు 13వ యాది సభను హెచ్ఆర్ఎఫ్ జిల్లా నాయకుడు బండి కోటేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు, టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తీగల జీవన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సరుకుల పంపిణీ

గీసుగొండ, మే 14: మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన ఈర్ల నరేశ్ అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం గ్రామానికి చెందిన సాధన యూత్ సభ్యులు పరామర్శించారు. 50కిలోల బియ్యంతోపాటు నిత్యావసర సరుకులను అందించారు. పరామర్శించిన వారిలో యూత్ సభ్యులు తాళ్లపెల్లి ప్రసాద్, నాగరాజు, తిరుమలేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎంపికైన ఎల్బీ కాలేజీ ఎన్‌సీసీ కెడెట్లతో సదానందం

## జాతీయ సమైక్యతా శిబిరానికి ఎల్బీ ఎన్‌సీసీ కెడెట్లు

హనుమకొండ చౌరస్తా, మే 14: లాల్ బహదూర్ కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ పదో తెలంగాణ బెటాలియన్ నుంచి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఈబీఎస్‌సీ జాతీయ సమైక్యతా శిబిరానికి 17 మంది ఎంపికై హైదరాబాద్‌లో జరిగే జాతీయ క్యాంపులో పాల్గొనడానికి బయల్దేరినట్లు ఎల్బీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎన్‌సీసీ ఆర్మీ క్యాడెట్స్, ఎయిర్‌ఫోర్స్, నేవీ, జాతి సమైక్యత, జాతిభద్రత, జాతీయ సమ్మేళనం కోసం అన్ని రాష్ట్రాల వారి ప్రతిభను ఈ క్యాంపులో ప్రదర్శిస్తారని వివరించారు. కాలేజీ నుంచి ప్రతిభావంతులకు అవకాశం కల్పించిన 10 తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ అజయ్ నంద కండూరి, ఏవో రవి సుకేరే కృతజ్ఞతలు తెలిపారు. పది రోజులు హైదరాబాద్‌లో సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, సీనియర్ అండర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, జూనియర్ అండర్ ఆఫీసర్ సంతోషి, 17మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME

★I, RAHIM BHAI MISTRY, R/o. H.No. 8-8-68, Khoja Mohalla, GR Gutta, Warangal, Telangana, Pin-506 002, have Changed My Name as "RAHIM MISTRY" for future purpose.
NT-327628

CHANGE OF NAME

I, M.MANASA, D/o. SUDHKAR, W/o. VALABOJU JAGAN, R/o. 18-1-28, Chaitanya nagar, near Ursu, Rangashaipet, Warangal- 506005, Have changed my name to M.MANASA, D/o. SUDHAKAR, W/o. VALABOJU JAGAN, for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# మిల్లర్లు కొర్రీలు పెడితే బ్లాక్ లిస్ట్ తప్పదు

- నాణ్యమైన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలి
- రైతులను మోసం చేస్తే మిల్లర్లపై చర్యలు
- డీసీవో సంజీవరెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి

బుధరావుపేటలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీసీవో

ఖానాపురం, మే 14: ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు కొర్రీలు పెడితే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాల్సి వస్తుందని డీసీవో సంజీవరెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి హెచ్చరించారు. బుధరావుపేటలో రోడ్లపై రైతులు ఆరబోసిన ధాన్యాన్ని మంగళవారం వారు పరిశీలించారు. అదేవిధంగా పద్మావతి ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 1010 ఏ గ్రేడ్‌లో కొనుగోలు చేసి మిల్లుకు పంపిన తర్వాత కామన్ గ్రేడ్ కింద తీసుకుని రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అధికారుల దృష్టికి రైతులు, సెంటర్ నిర్వాహకులు తీసుకెళ్లారు. అక్కడే ధాన్యాన్ని పరిశీలించి ఏ గ్రేడ్ వర్తిస్తుందని రైతులకు తెలిపారు. అనంతరం ఖానాపురం శివారులోని శ్రీనివాస రైస్ మిల్లులో దిగుమతులను తనిఖీ చేసి 1010 ధాన్యాన్ని యంత్రం ద్వారా గుర్తించారు. బియ్యం శాతం బాగా రావడంతో ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని మిల్లు యాజమానికి సూచించారు. మరోసారి ఇలాంటి ఘటనలకు పాల్పడితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో 188 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఇప్పటి వరకు 30,489 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు చెల్లించాల్సిన రూ. 67 కోట్లలో ఇప్పటి వరకు రూ. 47 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మరో రూ. 10 కోట్లు ఖాతాల్లో జమ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీఎస్‌వో శివప్రసాద్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కీరూనాయక్, టెక్నికల్ మేనేజర్ రాజయ్య, డీటీ స్వప్న, సొసైటీ సీఈవో ఆంజనేయులు, రాజు, వినయ్, కొమురయ్య, సెంటర్ నిర్వాహకులు చెడుపాక ఉపేందర్, నర్సయ్య పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

మహేందర్ (ఫైల్)

సంగెం, మే 14: రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం మండలంలోని కుంటపల్లిలో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కలకొండ మహేందర్(30) చిన్నప్పుడు తల్లిదండ్రులను కోల్పోయాడు. దీంతో మహేందర్‌తోపాటు అతడి అన్నను వారి పెద్దనాన్న పెంచి పెద్ద చేశాడు. మహేందర్ సోదరుడు వరంగల్‌లో ప్రైవేట్ ఎల్అక్షీషన్‌గా పనిచేస్తున్నాడు. మహేందర్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ మద్యానికి బానిసయ్యాడు. పెళ్లి కావట్లేదని కొన్నాళ్లుగా మనస్తాపం చెందుతున్నాడు. సోమవారం సాయంత్రం వెళ్లిన మహేందర్ చింతలపల్లి రైల్వేగేట్ సమీపంలోని వరంగల్-విజయవాడ రైల్వేలైన్‌లో గుర్తుతెలియని రైలు ఢీకొట్టడంతో తల, మొండెం వేరయ్యాయి. మంగళవారం ఉదయం చుట్టుపక్కల వారు చూసి మహేందర్‌గా గుర్తించారు. చింతలపల్లి రైల్వేగేట్ సమీపంలో ట్రాక్ డెత్ స్పాట్‌గా ఉందని, ఇప్పటివరకు అదే స్పాట్‌లో ఎనిమిది మంది రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నారని చర్చించుకుంటున్నారు.

## చికిత్స పొందుతూ మృతి

కాజీపేట, మే 14 : ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడిన వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. జీఆర్పీ ఎస్సై మోహినుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 4వ తేదీన సికింద్రాబాద్-దాణాపూర్‌కు వెళ్తున్న రాక్సోల్ ఎక్స్‌ప్రెస్ రైలులో నుంచి కాజీపేట రైల్వే జంక్షన్ మొదటి ప్లాట్‌ఫారంపై గుర్తుతెలియని వ్యక్తి పడిపోయాడు. తీవ్రగాయాలు కాగా చికిత్స కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడి వద్ద ఆధారాలేవీ లేవని, 50 నుంచి 55 ఏళ్ల వయసు, 5.6 ఫీట్ల ఎత్తు, తల గుండు, పిలక ఉందని తెలిపారు. మృతదేహాన్ని వరంగల్ మార్చురీలో భద్రపరిచామని చెప్పారు.

## జర్నలిస్టుపై దాడి.. ఫిర్యాదు

ఖిలావరంగల్, మే 14: పోలీస్ సైరన్ కారుతో హల్‌చల్ చేస్తున్న యువకులను ప్రశ్నించిన ఓ జర్నలిస్టుపై దాడి చేసి ఘటన సోమవారం అర్ధరాత్రి మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలోని సాకరాశికుంట రోడ్డులో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. ఓ చానల్‌లో పనిచేస్తున్న జర్నలిస్టు ఎన్నికల విధులు ముగించుకొని కరీమాబాద్‌లోని ఇంటికి వెళుతున్నాడు. సాకరాశికుంటకు రాకగానే ఓ కారులో కొంత మంది యువకులు పోలీసు సైరన్ వేసి హల్చల్ చేస్తుంటే ప్రశ్నించాడు. దీంతో నలుగురు వ్యక్తులు కారు దిగి అతడిపై దాడికి పాల్పడ్డారు. గొడవ పెరుగుతున్న క్రమంలో స్థానికులు గుమిగూడడంతో వారు పారిపోయినట్లు తెలిపాడు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మిల్స్‌కాలనీ సీఐ పీ మల్లయ్యకు తూర్పు జర్నలిస్టుల ఆధ్వర్యంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

## 11 మందికి జరిమానా

పోచమ్మమైదాన్, మే 14: వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 11 మందికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ. 18,200 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ కె.శ్రీధర్ మంగళవారం తెలిపారు. అలాగే, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నలుగురికి రూ. 4000 జరిమానా విధించారని పేర్కొన్నారు.



పిల్లల వార్డు దారిలోని ఏర్పడిన నీటి గుంత

## ఎంజీఎం పిల్లల వార్డు దారిలో గుంత

### అవస్థలు పడుతున్న తల్లిదండ్రులు

పోచమ్మమైదాన్, మే 14: వరంగల్ ఎంజీఎం దవాఖానలోని పిల్లల వార్డుకు వెళ్లే దారిలో గుంత ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షానికి నీరు నిల్వడంతో సిబ్బందితోపాటు పిల్లల తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే, ఇక్కడే మానసిక రోగుల వార్డు సైతం ఉండడంతో రెండు వార్డుల పేషెంట్లు, అటెండెంట్లకు తిప్పలు తప్పడం లేదు. ద్విచక్ర వాహనదారులు మోకాల్లోతు నీటిలో నడుపుకుంటూ ప్రమాదాలకు గురవుతున్నారని రోగుల కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ప్రజలు బీజేపీ వైపే నిలిచారు : అరూరి రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్

వరంగల్, మే 14 : లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ నియోజకవర్గ ప్రజలు బీజేపీ వైపే నిలిచారని ఆ పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని వేద బాంక్వెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో సైలెంట్ ఓటింగ్ బీజేపీకి పడ్డాయన్నారు. బీజేపీని చూస్తేనే కాంగ్రెస్ వెన్నులో వణుకు పుట్టిందని, కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు పట్టించుకోలేదన్నారు. పోలింగ్ సమయంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ఓట్ ఫర్ కాంగ్రెస్ అని ప్రచారం చేసిందని ఆరోపించారు. ఓరుగల్లు గడ్డపై కషాయం జెండా ఎగురడం ఖాయమన్నారు. బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ గెలువబోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కన్నా ఎక్కువ స్థానాలు బీజేపీకే వస్తాయని జోస్యం చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, పార్లమెంట్ ప్రభారీ మురళీధర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

నయీంనగర్, మే 14 : పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసరావు అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యవాదులకు, మతోన్మాదులకు మధ్య జరిగాయని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావాల్సిన విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, పారిశ్రామిక కారిడార్ వంటి హామీలు అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో జ్యోతి, కర్ణాకర్, శ్రీనివాస్, సదాలక్ష్మి, ఎల్లేశ్, సారంగపాణి, శ్రీనివాస్, సంతోష్, సదానందం, కర్రె భిక్షపతి పాల్గొన్నారు.

సమ్మయ్యకు నియామక పత్రం అందజేస్తున్న కేయూ వీసీ రమేశ్

## కేయూ వసతిగృహాల డైరెక్టర్‌గా సమ్మయ్య

హనుమకొండ చౌరస్తా, మే 14: కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహాల నూతన సంచాలకుడిగా ఫార్మసీ విభాగం ప్రొఫెసర్ గాదె సమ్మయ్యను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. సమ్మయ్య ఫార్మసీ విభాగం డీన్‌గా ఉన్నారు. ప్రస్తుత డైరెక్టర్ ప్రొఫెసర్ పీ శ్రీనివాసరావు రాజీనామా చేయగా ఖాళీ ఏర్పడింది. దీంతో గాదె సమ్మయ్యను నియమిస్తూ వీసీ తాటికొండ రమేశ్ ఉత్తర్వులు అందజేశారు.

## కేయూ మహిళా పీజీ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా మధుశ్రీ

హనుమకొండ చౌరస్తా, మే 14: సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా పీజీ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ జీ మధుశ్రీని నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఆమె విశ్వవిద్యాలయంలో 2007లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఒప్పంద అధ్యాపకురాలిగా చేరారు. కాలేజీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఇన్‌చార్జిగా కూడా ఉన్నారు. 24 పరిశోధన పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించారు. నాలుగు పుస్తకాలను రచించారు. ఒక జాతీయ సదస్సుకు డైరెక్టర్‌గా వ్యవహరించారు.

## కొనసాగుతున్న దేవాదుల పంపింగ్

కన్నాయిగూడెం, మే 14 : చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులో మూడు మోటర్ల ద్వారా గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతుండగా మంగళవారం రెండు మోటర్లను బంద్ చేశారు. ఫేస్-3లోని మోటర్-6 ఆన్ చేసి 292 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు. ప్రస్తుతం దేవాదుల వద్ద 74.30 మీటర్ల నీటి మట్టం ఉంది.

# నర్సంపేటలో బర్రెల దొంగతనం

- కాపుకాసి మహిళా దొంగను పట్టుకున్న గ్రామస్తులు
- పరారైన ముగ్గురు వ్యక్తులు

మహిళను స్తంభానికి కట్టేసిన గ్రామస్తులు

నర్సంపేటరూరల్, మే 14 : బర్రెలను దొంగతనం చేస్తున్న మహిళను పట్టుకొని స్తంభానికి కట్టేసిన ఘటన పట్టణ పరిధి సర్వాపురం 5వ వార్డులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సర్వాపురంలో వారం రోజులుగా దూడలు, బర్రెలు మాయమవుతున్నాయి. దీంతో గ్రామస్తులు అప్రమత్తమయ్యారు. మంగళవారం తెల్లవారుజామున అనుమానాస్పదంగా తిరుగుతున్న వారి కదిలికలపై దృష్టి పెట్టారు. వేముని స్వామికి చెందిన నాలుగు బర్రెలను ఇంటి ముందు కట్టేశాడు. పట్టణానికి చెందిన నలుగురు దొంగలు బర్రెలను దొంగిలించబోగా గ్రామస్తులు కాపు కాచి పట్టుకోబోయారు. దొంగలు పారిపోతుండగా అందులో ఒకరైన మేరీని పట్టుకొని స్తంభానికి కట్టేశారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

# యథేచ్ఛగా మొరం దందా

- చెరువుల్లో భారీ గుంతలు
- గతంలో పలువురు మృత్యువాత

చెరువులో టిప్పర్‌లో మొరం నింపుతున్న పొక్లెయిన్

శాయంపేట, మే 14: మండలంలోని పలు గ్రామాల్లో మొరం దందా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులను మచ్చిక చేసుకొని పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు, లారీల్లో తరలిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువు శికంలో తవ్వకాలతో ఏర్పడిన గుంతలు ప్రాణాలను తీస్తున్నాయి. గుంతల్లో నీరు నిండాక ఈత కొట్టేందుకు వెళ్లిన బాలురు, ఎడ్ల బండ్లు, రైతులు పడిపోయి గతంలో ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. శాయంపేటలోని నల్లకుంట నుంచి మొరం అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నల్లమట్టిని రాత్రుళ్లు జేసీబీలు పెట్టి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.950 చొప్పున వందలాది ట్రాక్టర్ల మట్టిని తరలిస్తున్నట్లు స్థానికులు చెప్పారు. తహరాపూర్‌లో ఇటీవల చెరువులో మట్టి తరలింపునకు అనుమతి పొంది, నిబంధనలు ఉల్లంఘించి భారీగా తరలించడంతో ఐదు టిప్పర్లను సీజ్ చేశారు. సూరంపేట, పత్తిపాక, జోగంపల్లి, శాయంపేట, పెద్దకోడెపాకతోపాటు చాలా గ్రామాల్లో అనుమతులు లేకుండానే తవ్వకాలు చేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మొరం దందాపై అధికారులు మౌనంగా ఉండటంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ప్రైవేట్ వ్యక్తులు మొరం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు చెబుతున్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రకాశ్‌రావు, సభ్యులు

## భద్రకాళి కల్యాణాన్ని జయప్రదం చేయాలి

గిర్మాజీపేట, మే 14: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న శ్రీభద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఆర్ఎన్‌టీ రోడ్డులోని పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. గురువారం ఉదయం రథోత్సవం, కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆవోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనుపునూరి వీరన్న, ప్రోగాం కన్వీనర్లు మల్యాల వీరమల్లయ్య, అయితా గోపీనాథ్ పాల్గొన్నారు.

రుద్రహోమంలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

## ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం

ఐనవోలు, మే 14: ఐనవోలు మల్లికార్జునస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం మాస సంక్రమణను పురస్కరించుకొని గొల్లకేతమ్మ, బలిజమేడాలమ్మ సమేత మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. ఒగ్గు పూజారులు పెద్దపట్నం వేశారు. కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, నందనం మధుశర్మ పాల్గొన్నారు.

శ్వేతార్కుడిని సన్నిధిలో తెలంగాణ ఫైనాన్స్ చైర్మన్ రాజయ్య

## శ్వేతార్కుడికి సిరిసిల్ల రాజయ్య పూజలు

కాజీపేట, మే 14: కాజీపేట పట్టణంలోని శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో మంగళవారం తెలంగాణ ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు పూర్ణకుంభం, వేదమంత్రోచ్చారణలతో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అయినవోలు సాయికృష్ణ శర్మ మంత్రోచ్చారణల మధ్య అర్చకుడు రాజయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి చిత్రపటం అందజేసి, శేషవస్త్రాలతో సన్మానించి, ఆశీర్వచనం నిర్వహించారు. 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమా-రవీందర్ యాదవ్, రేపల్లె రంగనాథ్ ఉన్నారు.

విద్యుత్ దీపాల వెలుగులతో మెరిసిపోతున్న చర్చి

## శతాబ్ది ఉత్సవాలకు తిమ్మరాయిన్‌పహాడ్ చర్చి సిద్ధం

చెన్నారావుపేట, మే 14: తిమ్మరాయిన్‌పహాడ్‌లో 1924లో ఏర్పడిన చర్చి శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబైంది. గ్రామంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు రెవా ఫాదర్ యాగారెడ్డి మంగళవారం తెలిపారు. పునీత రాయప్ప ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద చర్చిగా అవతరించిందన్నారు. గ్రామంలో మరణించిన వారి ఆత్మల నిత్య విశ్రాంతి కోసం బుధవారం సమష్టి దివ్య